క్లుప్తంగా

బంగారు తిరుచ్చిపై కల్యాణ వెంకన్న

చంద్రగిరి(తిరుపతి రూరల్): శ్రీనివాసమంగాపురంలోని కళ్యాణ వేంకటేశ్వర స్వామి శనివారం శ్రీదేవి, భూదేవి సమేతంగా బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గురుమూర్తి, చంద్రగిరి సీఐ ఓబులేసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల తనిఖీ

పాకాల: మండలంలోని పలు ఆర్‌బీకేలను జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు శనివారం జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి ధనుంజయ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఎరువుల కొరతపై రైతులతో మాట్లాడారు. రైతులకు కావలసిన పనిముట్ల వివరాలు, ఖరీఫ్ సీజన్‌కు వేరుశనగ విత్తన కాయలు ఎంత మొతాదులో కావాలో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఓ పుష్పావతి, ఏఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ



వధువుకు పెళ్లికానుక ఇస్తున్న భాస్కర్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని కేకేవీపురం పంచాయతీ వెంకట్రామాపురంలో త్వరలో పెళ్లి చేసుకోనున్న వధువు కావేరికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పంపిన పెళ్లి కానుకను శనివారం నెన్నూరు డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ జానకిరామ్ అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్ర బాబు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది హాజరు తప్పనిసరి

పాకాల: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బంది హాజరు తప్పనిసరిగా ఉండాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ శాస్త్రి హెచ్చరించారు. ఆయన శనివారం నేంద్రగుంట, పాకాల, దామలచెరువు మద్యం దుకాణాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తనిఖీ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

తిరుపతి కల్చరల్: జీవకోన జీవలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు రాచగుండ్ల చంద్రశేఖర్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్న సమారాధన, సాయంత్రం 4.30 నుంచి రాత్రి 9 గంటల వరకు కడప జిల్లాకు చెందిన కె.వీరశేఖరాచారి వీరబ్రహ్మంగారి కాలజ్ఞాన ప్రవచనాలు ఉంటాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

పోటెత్తిన భక్తులు

పదో తరగతి పరీక్షలు ముగిశాయి. ఇంటర్ పరీక్ష ఫలితాలు వెలువడ్డాయి. అలాగే వేసవి సెలవులు రావడంతో తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. దర్శనం టోకెన్ల కోసం శనివారం అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఉదయం నుంచి క్యూలో బారులుతీరారు. చంటి పిల్లలు, లగేజీతో కేంద్రంలో పడిగాపులు కాశారు. మరో వైపు కాలినడక భక్తులు అలిపిరి వద్ద దీపారాధన చేసి, కొబ్బరికాయలు కొట్టి, తిరునామం ధరించి, మెట్ల పూజ చేసి తిరుమలకు పయనమయ్యారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



అలిపిరి వద్ద లగేజీ కేంద్రం వద్ద భక్తులు



అలిపిరి మెట్ల మార్గంలో వెళ్తున్న భక్తులు



టోకెన్ల కోసం క్యూలైన్‌లో..



క్యూలో ఉన్న భక్తులు




అల్పాహారం తీసుకుంటున్న భక్తులు



లగేజీ కేంద్రంలో పిల్లలతో పడిగాపులు

పేదల సంక్షేమానికి పెద్దపీట



రైతులతో మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- అన్ని వర్గాలకు సముచిత స్థానం
- రైతు కుటుంబాలను కలసిన మోహిత్‌రెడ్డి
- నాన్న బాటలోనే నడుస్తానని హామీ

భాకరాపేట: జగనన్న ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిందని వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం భాకరాపేట పంచాయతీలో గడప గడపకూ మహా పాదయాత్ర చేపట్టారు. భాకరాపేటలోని పూల వ్యాపారులను కలిసి మాట్లాడారు. పొలాల్లోనే ఇళ్లు కట్టుకున్న రైతు కుటుంబాలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ వెళ్లిన ప్రతి ఇంటి వద్దా సంక్షేమ పథకాలు అందాయని చెబుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఏ ప్రభుత్వమూ ఇలా పథకాలు అందించలేదని తెలిపారని వివరించారు. నాన్న బాటలోనే పయనిస్తూ నియోజక వర్గంలోని ప్రతి కుటుంబానికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, నాయకులు మహేంద్రరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, మధు, బాబీ, దాము, తహసీల్దార్ హనుమాన్‌నాయక్, సూపరింటెండెంట్ సతీష్, ట్రాన్స్‌కో ఏడీ శివయ్య పాల్గొన్నారు.

శరవేగంగా గంగమ్మ గుడి రోడ్డు పనులు



రోడ్డు పనులను పరిశీలిస్తున్న భూమన అభినయ్ రెడ్డి, ఎస్ఈ మోహన్

తిరుపతి తుడా: గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయి. గాంధీ విగ్రహం కూడలి- తుడా కార్యాలయం వరకు మాస్టర్ ప్లాన్ రోడ్డును విస్తరిస్తున్నారు. జాతర ముహూర్తం దగ్గర పడుతుండడంతో పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. బీటీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలు గొప్పగా చెప్పుకునేలా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రోడ్డును వేగంగా అభివృద్ధి చేసే క్రమంలో కొత్త టెక్నాలజీని వినియోగించామన్నారు. వైబ్రేటింగ్ కమ్ రోలింగ్ విధానంతో రోడ్డు పటిష్టంగా ఉండేందుకు చర్యలు చేపట్టామన్నారు. నగర నడిబొడ్డున అందుబాటులోకి వచ్చిన మాస్టర్ ప్లాన్ రోడ్డుతో ప్రజలు ఎంతో ఉపశమనం పొందనున్నామన్నారు. ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డీఈఈ దేవిక, జేసీఎస్ అధ్యక్షుడు బాలిశెట్టి కిశోర్, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు ఉదయ్‌గిరి రమేష్, ఇమ్రాన్ బాష, చైతన్య యాదవ్, బెనర్జీ, నిహార్ రెడ్డి, అనిల్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్..!





మాట్లాడుతున్న కొత్తపాటి మునీశ్వర్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జేసీఎస్ నేతలు

తిరుపతి రూరల్: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలో జగనన్న సైనికులు 1,04,443 ఇళ్లను సందర్శించారని తిరుపతి రూరల్ మండల జగనన్న సచివాలయాల కన్వీనర్ కొత్తపాటి మునీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం వైఎస్సార్ సీపీ తిరుపతి రూరల్ మండల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చంద్రగిరి నియోజకవర్గంలో తాము 1,04,443 ఇళ్లను సందర్శించి సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించామన్నారు. 77,656 కుటుంబాల వారు జగనన్నకు అండగా ఉంటామని మిస్డ్‌కాల్ చేసి సపోర్ట్ చేశారని తెలిపారు. వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రరెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో సందర్శించిన ఇళ్లలో 74 శాతం మంది మళ్లీ సీఎంగా జగన్, ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలవాలని కోరుకుంటున్నారని చెప్పారు. తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, ఎంపీటీసీ మూలం చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తుకు విశేష ఆదరణ

తిరుపతి కల్చరల్: జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోందని, జగనన్నే మళ్లీ రావాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారని జేసీఎస్ అధ్యక్షుడు బాలశెట్టి కిషోర్ తెలిపారు. ఆయన శనివారం ప్రెస్‌క్లబ్‌లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ప్రజా మద్దతు పుస్తకాలను ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమన సారథ్యంలో ఈ నెల 7 నుంచి వైఎస్సార్ సీపీ నేతలు ప్రతి ఇంటికీ వెళ్లి మాట్లాడినట్టు పేర్కొన్నారు. 1.45 కోటి కుటుంబాలు పాల్గొనగా 1.10 కోట్ల మిస్డ్ కాల్స్ వచ్చినట్టు తెలిపారు. 2024 ఎన్నికల్లోనూ విజయకేతం ఎగురవేస్తామని నమ్మకం, భరోసా కలిగినట్టు వివరించారు. జేసీఎస్ నేతలు ఉదయగిరి రమేష్, రఘునంద గౌడ్, మద్దాలి శేఖర్, దొడ్డారెడ్డి మురళీరెడ్డి, కోటారి సుభాష్, గయాజ్ పాల్గొన్నారు.

సంతలో భోజనం వితరణ




పాకాల: మండలంలోని దామలచెరువు వారపు సంతలో శనివారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సొంత నిధులతో రైతులు, వ్యాపారులకు భోజనం పెట్టారు. రైతులు, వ్యాపారులు మాట్లాడుతూ తమ ఆకలి తీర్చిన ఎమ్మెల్యే కుటుంబానికి రుణపడి ఉంటామని తెలిపారు. నిస్వార్థ సేవలు అందించే నాయకుడిని మునుపెన్నడూ చూడలేదని గుర్తు చేశారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి లాగా సొంత నిధులను ఖర్చు చేసే వారు లేరని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలిచి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు.

సీగొల్లపల్లిలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



ఎన్ఎస్ఎస్ శిబిరంలో అధ్యాపకులు, విద్యార్థులు

తిరుపతి రూరల్: మండలంలోని సీగొల్లపల్లిలో శనివారం రాయలసీమ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాన్ని ప్రిన్సిపాల్ రాజశేఖర్ బాబు ప్రారంభించారు. గ్రామంలో ఇంటి ఇంటికీ వెళ్లి ఆధార్, రేషన్, పాన్‌కార్డు వంటి పలు సర్టిఫికెట్లు, ప్రభుత్వ కార్యక్రమాల గురించి ఆరా తీశారు. ఆధార్ కార్డులు, రేషన్‌కార్డులు లేని వారిని గుర్తించి, వారి చేత దరఖాస్తు చేయించారు. ఈ ప్రత్యేక శిబిరం వారం రోజులు నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ యూనిట్ కో-ఆర్డినేటర్ బాలసుబ్రమణ్యం తెలిపారు. కళాశాల దత్తత గ్రామం అయిన సీగొల్లపల్లి అభివృద్ధి కోసం ఎన్ఎస్ఎస్ తరపున పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.



దళితులను వంచించిన చరిత్ర చంద్రబాబుది



మాట్లాడుతున్న మల్లారపు మధు

తిరుపతి కల్చరల్: దళితులుగా ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని హేళన చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడని వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు, ఎస్సీ సెల్ రాయలసీమ జిల్లాల కో ఆర్డినేటర్ దేవదానం ధ్వజమెత్తారు. వారు శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజా సంకల్పయాత్ర చేసి అశేష ప్రజాదరణతో అధికారం చేపట్టిన సీఎం జగనన్న నవరత్నాలతో పేద బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక చంద్రబాబు, లోకేష్ బురదజల్లడం దుర్మార్గమన్నారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు వై.వెంకటస్వామి, అధికార ప్రతినిధి బాల పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి ఎడ్యుకేషన్: ఉన్నత విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్(ఏబీఆర్ఎస్ఎం) రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ వైవి.రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఇటీవల యూజీసీ కార్యదర్శిగా నియమితులైన ప్రొఫెసర్ మహేష్‌జోషిని కలిసి విన్నవించినట్లు తెలిపారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

అద్వితీయం అమృత గాన నీరాజనం

తిరుపతి కల్చరల్: ఘంటసాల, సాలూరి రాజేశ్వరరావు, ఎన్‌టీఆర్ జత జయంతి ఉత్సవాల సందర్భంగా తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి నిర్వహించిన అమృత గాన నీరాజనం అద్వితీయంగా సాగింది. గాయనీ గాయకులు హర్షవర్ధన్, సాయిరామ్, మణికంఠ, ప్రవస్తి, రాజు, అభిఖ్య, శ్రీధర్, గణేష్ ఘంటసాల సుమధుర గీతాలను పాడి చేసి శ్రోతలను ఆకట్టుకున్నారు. తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి సీఆర్‌కే.శేషగిరిరావు, శాంతావాణి, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

కెశ్విన్ ఎంజీలో విద్యుత్ కారు ఆవిష్కరణ



తిరుపతి కల్చరల్: తిరుపతి-చెన్నై బైపాస్ రోడ్డులోని తూకివాకం వద్దనున్న కెశ్విన్ ఎంజీ షోరూంలో శనివారం కొత్త కామెట్ విద్యుత్ కారును ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, ఎస్‌బీఐ మేనేజర్ రవి ఆవిష్కరించారు. షోరూం అధినేత ఆర్.ఉదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కారు ఎక్స్ షోరూం ధర 7.98 లక్షలు ఉందని తెలిపారు. సీఈవో వెంకటరమణ, జీఎంలు విమల్ కుమార్, ఆర్ఎల్ఎస్.రావు, చిన్నారెడ్డి, ఎస్ఎంఎస్.రావు పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డి ఆరోపణలు నిరాధారం


తిరుపతి కల్చరల్: ఎన్ఆర్ఐ మధుసూదన్‌రెడ్డి తమ కుటుంబంపై చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొత్రమంగళానికి చెందిన అతని తల్లి లక్ష్మీభగీరథి తెలిపారు. ఆమె శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తన కొడుకు అమెరికా నుంచి వచ్చిన ప్రతిసారీ ఆస్తుల పంపకాలపై గొడవ చేస్తున్నాడని తెలిపారు. తమ కుటుంబానికి పెద్ద దిక్కులా ఉన్న అల్లుడు గంపల వెంకటరమణారెడ్డి రూ.కోటి తీసుకుని మోసం చేశాడని చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

ఐఐటీ–జేఈఈ మెయిన్స్‌లో పలువురు ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారు. జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారు. వారిని ఆయా విద్యా సంస్థల ప్రతినిధులు, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

–తిరుపతి ఎడ్యుకేషన్

శ్రీచైతన్యలో..



విద్యార్థులతో శ్రీచైతన్య ఏజీఎం తదితరులు

తమ విద్యార్థులు ఉత్తమ పర్సంటైల్ స్కోరు సాధించినట్లు తిరుపతిలోని శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం బీవీ.ప్రసాద్ తెలిపారు. పి.రమణసునిల్ 211, జీవీఎస్.ప్రణీత్ 303, ఎస్.లలిత 540, ఎస్.తేజసాయి ఈశ్వర్‌రెడ్డి 568, జి.తేజస్విని 825, ఎస్ఎస్.శరణ్ 1792 వంటి జాతీయ స్థాయి ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు.


కృష్ణారెడ్డి శ్రీచైతన్యలో..



కులదీప్‌రెడ్డి, రంగచేతన్ రామ్‌తిలక్

ఐఐటీ జేఈఈ మెయిన్స్‌లో తమ విద్యార్థులు ఉత్తమ పర్సంటైల్ స్కోరు సాధించినట్లు కృష్ణారెడ్డి శ్రీచైతన్య చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. సి.కులదీప్‌రెడ్డి 99.42, రంగచేతన్ రామ్‌తిలక్ 99.31, పి.వర్షితారెడ్డి 98.94, వై.బర్వాజ్ 98.88, టి.బాలాజీ 98.61, ఎ.హరికృష్ణ 98.48, పి.యుగంధర్‌రెడ్డి 98.44, ఎం.వెంకటలక్ష్మి 98.12, వి.వష్టి 98.08 శాతం పర్సంటైల్ స్కోరు సాధించారని తెలిపారు.

ఎస్ఆర్ అకాడమీలో..



విద్యార్థిని అభినందిస్తున్న రమేష్ తదితరులు

ఐఐటీ–జేఈఈ మెయిన్స్‌లో తిరుపతి శ్రీనివాసపురంలోని ఎస్ఆర్ అకాడమీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ పర్సంటైల్ స్కోరు సాధించారు. కె.దినేష్ 1649వ ర్యాంకు సాధించినట్లు అకాడమీ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్ తెలిపారు.

విశ్వసాయిలో..



టి.యువదీప్, కె.అఖిల్

ఐఐటీ–జేఈఈ మెయిన్స్‌లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తిరుపతిలోని విశ్వసాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జితేంద్ర తెలిపారు. టి.యువదీప్ జాతీయ స్థాయిలో 1097వ ర్యాంకు, కె.అఖిల్ 11,805, వైఎస్.రాకేష్ 14,130 ర్యాంకులు సాధించారు.

నారాయణలో..



విద్యార్థులతో కొండలరావు

ఐఐటీ–జేఈఈ మెయిన్స్‌లో తమ విద్యార్థులు ఉత్తమ పర్సంటైల్ స్కోరు సాధించినట్లు నారాయణ విద్యాసంస్థల డీజీఎం కొండలరావు తెలిపారు. సి.మిఖిల్ జాతీయ స్థాయిలో 40వ ర్యాంకు, వింద్య 138, బాబుసుజన్ రెడ్డి 155, భువనచంద్ర 162, శశాంక్‌రెడ్డి 208, జస్విన్‌రెడ్డి 494, మనోజ్‌కుమార్ 741, కృతిబేతు 911, ప్రేమచంద్రారెడ్డి 1053 ర్యాంకులు సాధించారు. వారిని అభినందించారు.


షార్ట్ సర్క్యూట్‌తో మంటలు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మేయర్ శిరీష

తిరుపతి క్రైమ్: కరకంబాడి రోడ్డులోని తిరుమల రెడ్డి నగర్ శ్రీ నిలయం అపార్ట్‌మెంట్ ప్లాట్ నెంబర్ 202లో శనివారం షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. రెండు గదుల్లో ఫర్నీచర్, విద్యుత్ ఉపకరణాలు కాలిపోయాయి. సుమారు రూ.7 లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు బాధితురాలు అరుణ తెలిపారు. సంఘటన స్థలాన్ని మేయర్ శిరీష, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు పరిశీలించారు.

అభయక్షేత్రానికి వితరణ



సరుకులు అందజేస్తున్న చదలవాడ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

రేణిగుంట: స్థానిక బిస్మిల్లానగర్‌లోని అభయక్షేత్రంలో చదలవాడ వెంకట రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం విద్యార్థులు శనివారం నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. చదలవాడ విద్యాసంస్థల అధినేత చదలవాడ కృష్ణమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ వితరణ చేసినట్లు ఈసీఈ విభాగాధిపతి మురళీమోహన్‌బాబు అన్నారు. అనాథలు, అభాగ్యులు, దివ్యాంగులను చేరదీసి సేవలందిస్తున్న అభయక్షేత్రం నిర్వాహకురాలు తస్లీమాను ఆయన అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ పటేల్ పాల్గొన్నారు.